

7, 8 తేదీల్లో కౌలు రైతు సంఘం జిల్లా మహా సభలు

పోడూరు: కౌలు రైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం పోడూరులో సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడారు. కౌలు రైతుల సంఘం జిల్లా 4 మహాసభలు సెప్టెంబర్ 7, 8 తేదీల్లో పోడూరు మండలం కవిటంలో మేడపాటి పరశురామరెడ్డి కళ్యాణ మండపంలో జరుగుతున్నాయని తెలిపారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు తదితర సమస్యలపై సంఘం పోరాడుతోందన్నారు. మహాసభల జయప్రదానికి ఉద్యోగులు, వ్యాపారులు సహకరించాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులు పెచ్చెట్టి నర్శింహమూర్తి, ఎ.సన్యాసిరావు, ఇంజేటి శేఖర్, బొంతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి నిమ్మల రామానాయుడు

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

శకటాల ప్రదర్శన



మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

జిల్లా సమగ్రాభివృద్ధికి కోటమ్మ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దానికి అణుగుణంగా ముందుకు సాగుతున్నామని జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం భీమవరం కలెక్టరేట్లో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో ఎందరో త్యాగమూర్తులు పోరాడి ప్రాణాలు అర్పించారని వారిని స్మరించుకోవాలని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. కొత్తగా ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్ వ్యవసాయక రాష్ట్రమన్నారు జిల్లాలో ఖరీఫ్ 2,27,657 ఎకరాలకు గాను లక్షా 53 వేల 24 ఎకరాల విస్తీర్ణంలో సాగు పూర్తయిందన్నారు. వ్యవసాయ రంగంలో నేడు 70 శాతం మంది కౌలు రైతులు ఉన్నారన్నారు. జిల్లాలో 69,500 మందికి కౌలు గుర్తింపు కార్డులు జారీ చేశామని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద భూమి ఉన్న ప్రతి రైతుకూ సంవత్సరానికి రూ.20 వేలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో వారితోపాటు ఆక్వా రంగానికి, కొబ్బరి పంటలకు ప్రాధాన్యతిస్తున్నామన్నారు. మత్స్యకారులు చేపల వేటలో ప్రమాదవశాత్తూ మరణిస్తే వారి వారసులకు చంద్రన్న బీమా కింద రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లిస్తున్నామన్నారు. పాలకొల్లు, ఆకివీడు ప్రాంతాలలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో కాలువల ద్వారా నీరు అందించడానికి 332 పనులకు గాను 12 కోట్ల 69 లక్షలు 35 వేల రూపాయలు మంజూరు చేశామన్నారు. వరదల నేపథ్యంలో గట్లను బలోపేతం చేయడానికి 22 కోట్ల 56 లక్షల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా 91 వేల కుటుంబాలకు చెందిన లక్షా 29 వేల మందికి 29 లక్షల 53 వేల పని దినాలను కల్పించామన్నారు.

వేడుకల్లో భాగంగా ఆర్మీ, పోలీసులు, ఎన్‌సిసి కేడెట్లు గౌడ్స్ అండ్ గైడ్స్, యూత్ రెడ్‌క్రాస్ నుంచి ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎపిపి అడ్వాన్ నయీమ్ అస్మీ, జెసి రాహుల్ కుమార్‌రెడ్డి, అడిషనల్ ఎస్‌పి భీమారావుతో కలిసి గౌరవ వందనం స్వీకరించారు.

కళారూపాల ప్రదర్శన.. ★★★

సాంస్కృతిక కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలతో వివిధ కళారూపాలను ప్రదర్శించారు. విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అక్కడ వారిని ఆలోచింపజేశాయి. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు చెందిన వారిని సత్కరించారు. ఉత్తమ అధికారులకు అవార్డులు ప్రశంసా పత్రాలను అందించారు.

శకటాల ప్రదర్శన.. ★★★

గృహ నిర్మాణ, స్త్రీ శక్తి పథకం (మహిళలకు ఉచిత ప్రయాణం), జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రగతి నివేదిక, అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్, ఆరోగ్య సేవలకు సంబంధించి శకటాల ప్రదర్శన జరిగింది. అనంతరం ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఎన్‌జిఒలకు, ఇతర రంగాల వారికి పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్‌డిఒ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఎస్‌పి రావూరి గణేష్ జయ సూర్య పాల్గొన్నారు.



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మంత్రి రామానాయుడు, కలెక్టర్ నాగరాణి

ఎంతోమంది త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

కలెక్టర్ నాగరాణి

భీమవరం : ఎంతో మంది త్యాగాల ఫలితంగా స్వాతంత్రం వచ్చిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి జాతీయ జెండాను ఎగరవేశారు. ముందుగా జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంతోమంది నాయకుల త్యాగాల ఫలితంగా స్వాతంత్రం లభించిందన్నారు. ఆ మహా నాయకులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థినులు జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఒ మొగలి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్ర వేడుకల్లో యూత్ రెడ్ క్రాస్ ఆరంగేట్రం

కలెక్టరేట్లో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో యూత్ రెడ్‌క్రాస్ తొలిసారిగా ఆరంగేట్రం చేసింది. తణుకు ఎస్‌సిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్‌క్రాస్ కంటిజెంట్ వేడుకల్లో పాల్గొంది. రెడ్‌క్రాస్ కార్యకలాపాలకు నిధుల సేకరణ, వివిధ కార్యక్రమాలకు సహకరించిన 14 మంది అధికారులకు అభినందన పత్రాలను కలెక్టర్, మంత్రి రామానాయుడు అందజేసి సత్కరించారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి, కలెక్టర్

డిఎన్ఆర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

డిఎన్ఆర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిదిథిగా విచ్చేసిన డిఎన్ఆర్ కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు పాండురంగరాజు జాతీయ జండాను ఆవిష్కరించారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాండురంగరాజును ఘనంగా సత్కరించారు. కటికల పల్లారావు అధ్యక్షతన జరిగిన సభలో కళాశాల అసిస్టెంట్ సెక్రటరీ ఆర్.రామకృష్ణంరాజు, వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి పి.సీతారామరాజు మాట్లాడారు. వాకర్స్ ఉపాధ్యక్షులు వెంకట్రాజు, పిఆర్ఒ సూర్యప్రకాష్, సభ్యులు పాల్గొన్నారు.

లౌకిక రాజ్యాంగం అమలే నిజమైన దేశభక్తి : సిపిఎం

ప్రజాశక్తి - భీమవరం

దేశభక్తి అంటే మత విభేదాలు, ప్రయివేటీకరణతో రాజ్యాంగానికి తూట్లు పొడవడం కాదని, మత సామరస్యం ప్రభుత్వ రంగ అభివృద్ధి లౌకిక రాజ్యాంగాన్ని అమలు చేయడమే అసలైన దేశభక్తి అని సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాలతో దేశభక్తి పాటలతో సిపిఎం శ్రేణులు ఎర్ర చొక్కాలు ధరించి వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను పఠించారు. సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ దేశభక్తికి వక్ర భాష్యం చెబుతున్న నేటి పాలకులు స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని తెలిపారు. ఏం సాధించాలని స్వాతంత్రాన్ని తెచ్చుకున్నామో అది సాధించుకోకపోగా నేడు కుల, మత ప్రాంతాల పేరుతో సమైక్యతకు నష్టం కలిగిస్తున్నారన్నారు. రాజ్యాంగ వ్యవస్థలోని సంస్థలను అడ్డం పెట్టుకుని మేధావులపై, సామాజిక కార్యకర్తలపై, మీడియా ప్రతినిధులపై దాడులు చేస్తున్నారని తెలిపారు. చివరికి ఎన్నికల కమిషన్‌ను కూడా తప్పుదారి పట్టించి ప్రతిపక్షాల ఓట్లను కొల్లగొడుతున్నారన్నారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలను ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బి.వాసుదేవరావు, ఎం.రామాంజనేయులు ఇంజేటి శ్రీనివాస్, ఎం.ఆంజనేయులు, వైకుంఠరావు, రఫాయేలు ప్రజా నాట్యమండలి కళాకారులు షేక్ వలీ, రంగా త్రిమూర్తులు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు సీతారాం



పాలకొల్లు : మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు



భీమవరంలో ఉచిత బస్సు ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎంఎల్‌ఎ

రైట్.. రైట్..

జిల్లాలో స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన మంత్రి నిమ్మల, ఎంఎల్‌ఎలు

మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : నేతలు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్ర జనాభాలో సగ భాగమైన 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. పాలకొల్లులో 'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని స్థానిక బస్టాండ్‌లో మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం ప్రారంభించారు. మహిళలు, కూటమి నాయకులతో కలిసి శివదేవుని చిక్కాల నుంచి పాలకొల్లు ఆర్‌టిసి బస్టాండ్ వరకూ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయన్నారు. ఐదేళ్ల రాష్ట్రాన్ని పాలించిన జగన్ ఎపి బ్రాండ్‌ను నాశనం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ కూటమి నేతలు పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ నాగరాణి అన్నారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్‌విఆర్.ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, ఎంఎల్‌ఎ అంజిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కొక్కటీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.రాహుల్ కుమార్ రెడ్డి, టిడిపి భీమవరం నియోజవర్గ కన్వీనర్ తోట సీతారామలక్ష్మి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మెంటే పార్థసారథి, రాష్ట్ర కృష్ణ బలిజ సంక్షేమ సంఘం ఛైర్మన్ గంట త్రిమూర్తులు పాల్గొన్నారు.

నరసాపురం: స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు సర్వీసును ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ప్రారంభించి ఆయనే స్వయంగా మొగల్తూరు వరకూ బస్సు నడిపారు. మధ్యమధ్యలో బస్సును ఆపి మహిళా ప్రయాణికలను ఎక్కించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వం మైనార్టీ సలహాదారు షరీఫ్, టిడిపి ఇన్‌ఛార్జి రామరాజు పాల్గొన్నారు.

తణుకు : ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. స్థానిక బస్టాండ్‌లో ఉచిత మహిళా బస్సు ప్రయాణాన్ని ఎంఎల్‌ఎ ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రానికి ఆర్థిక భారం అయినప్పటికీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకంలో మహిళలు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్టు పొందొచ్చన్నారు. తణుకు ఆర్‌టిసి డిపో పరిధిలో మొత్తం 61 బస్సుల ద్వారా మహిళలు 16 రూట్లలో ఉచిత బస్సు ప్రయాణం పొందొచ్చని తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి ఆర్‌టిసి బస్సులో ఎంఎల్‌ఎ రాధాకృష్ణ ప్రయాణించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలతోపాటు ఆర్‌టిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెనుమంట్ర : ఎన్నికల్లో కూటమి ఇచ్చిన వాగ్దానాల అమలుల్లో 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అంకితమని ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సాయంత్రం మార్టేరు సెంటర్‌లో మహిళలకు ఉచిత బస్సు సర్వీస్‌ను ఆయన ప్రారంభించారు. మార్టేరు నుంచి సత్యవరం, కొయ్యేటిపాడు తదితర గ్రామాలకు బస్ నడిపారు. కోడేరులో జరిగిన సభలో ఎంఎల్‌ఎ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలుచేస్తూ, ప్రజలతో మమేకం అవుతుందన్నారు. రాష్ట్రం అంతటా స్త్రీ శక్తి బస్ సర్వీసు ద్వారా మహిళలు ప్రయాణం చేయొచ్చన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ఎఎంసి ఛైర్మన్ బడేటి బ్రహ్మాజీ, ఆచంట జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, కూటమి నాయకులు వెలగల బుల్లి రామిరెడ్డి, గూడూరి మురళీ మోహన్, చింతపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.



నరసాపురంలో ప్రారంభిస్తున్న విప్ నాయకర్



తాడేపల్లిగూడెంలో ప్రారంభిస్తున్న విప్ బొలిశెట్టి



తణుకులో ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ రాధాకృష్ణ



పెనుమంట్ర: బస్సును ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ పితాని

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద స్త్రీ శక్తి పథకాన్ని ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయడానికి కోట్ల రూపాయల వ్యయం అవుతుందని, అయినా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నారని తెలిపారు. తాడేపల్లిగూడెం డివిజన్ నుంచి 56 బస్సులు ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించడం హర్షణీయమన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ, బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, కూటమి నాయకులు, ఆర్‌టిసి డిపో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ ఎ.సుధారాణి పాల్గొన్నారు.



ఆకివీడు : దుంపగడపలో జీరో టిక్కెట్లు కొడుతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు

ఆకివీడు : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని దుంపగడప బస్ షెల్టర్ వద్ద డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు ప్రారంభించారు. దుంపగడప నుంచి భీమవరం వెళ్లే బస్సులో ఆయన ప్రయాణించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జీరో టికెట్లు అందజేశారు. అంతకుముందు అదే గ్రామంలో గ్రామస్తులు నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను ఆయన ప్రారంభించారు.

సార్వా ఆశలపై నీళ్లు..!

ఎగదన్నుతున్న డ్రెయిన్లు, పంట కాలువలు

ముంపులో వెయ్యి ఎకరాలు

ప్రజాశక్తి - ఆచంట

గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి నక్కల, తాడేరు, డ్రెయిన్లు ఉధృతంగా మారడంతో ఆచంట, ఆచంట వేమవరం, పెనుమంచిలి, శేషమ్మ చెరువు గ్రామాల సమీపంలోని సుమారు వెయ్యి ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగాయి. డ్రెయిన్ల సమీపంలోని పొలాలన్నీ జలాశయాలను తలపించడంతో రైతుల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎగువ నుంచి భారీగా మురుగునీరు కిందకు రావడంతో పంట పొలాల్లో సుమారు మూడు అడుగుల మేర నీరు నిలిచిపోయింది. దీంతో ఆచంట వేమవరం, ఆచంట, పెనుమంచిలి, రైతుల పరిస్థితి అతివృష్టి అనావృష్టిగా తయారైంది. రబీలో నీటి ఎద్దడి, ఖరీఫ్‌లో ముంపు ఏటా పరిపాటిగా మారడంతో అన్నదాతల పరిస్థితి అయోమయంగా తయారైంది. మండలంలో సుమారు 10 వేల 300 ఎకరాల్లో వరి సాగవుతోంది. ఆచంట, పెనుమంచిలి, ఆచంట వేమవరం గ్రామాల పరిధిలో సుమారు 6,500 ఎకరాల ఆయకట్టులో వరి సాగవుతోంది. ఈ విస్తరణ తాలూకా రైతులకు ఏ పంటా గ్యారెంటీ లేదు. ఆక్రమణలకు గురైన డ్రెయిన్లు, పంట కాలువలే ఈ దృష్టికి కారణమని ఆ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో రైతులు మొదటి దఫా ఎరువులు కోటా కూడా పూర్తిచేశారు. వరిచేలు ఏపుగా పెరుగుతున్న తరుణంలో భారీ వర్షం కారణంగా పొలాలు నీట మునిగాయి. దీంతో సార్వా పంటపై ఇక ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. డ్రెయిన్లు, పంట కాలువల ఆక్రమణలు తొలగించి ఎప్పటికప్పుడు తూడు, గుర్రపు డెక్కను తొలగిస్తే గానీ సార్వా పంట దక్కే అవకాశం లేదని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నిండా ముంచుతున్న నక్కల, తాడేరు డ్రెయిన్లు..



పెనుమంచిలిలో నీట మునిగిన వరిచేలు


మండలం మీదుగా ప్రవహిస్తున్న నక్కల, తాడేరు డ్రెయిన్లు మూడు గ్రామాల పరిధిలో ఉన్న ఆయుకట్టుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా నక్కల డ్రెయిన్ విశ్వరూపం దాల్చినప్పుడల్లా ఆచంట వేమవరం రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతుంటాయి. ఈ గ్రామంలో సుమారు 3,500 ఎకరాల వరి ఆయకట్టు ఉండగా ఒక నక్కల డ్రెయిన్ ఉధృతికి సుమారు 2 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లుతోంది. అదేవిధంగా తాడేరు డ్రెయిన్ వల్ల ఏటా మరో వెయ్యి ఎకరాలు పంట ముంపు బారిన పడుతోంది. ఈ గ్రామానికి ఎగువన ఉన్న పెనుమంచిలిలో కూడా తాడేరు మురుగు డ్రెయిన్ ప్రభావంతో సుమారు 800 ఎకరాల పొలాలు ముంపును ఎదుర్కొంటున్నాయి. ఈ రెండు డ్రెయిన్ల ప్రభావంతో ఆచంటలో సుమారు 1500 ఎకరాల ఆయకట్టు ముంపు బారిన పడుతోంది.

మేజర్ డ్రెయిన్‌లో ఒకటి..

జిల్లాలోని మేజర్ డ్రెయిన్‌లో ఒకటైన నక్కల డ్రెయిన్ డెల్టాలోని నిడదవోలు, ఆచంట, పాలకొల్లు, నియోజకవర్గంలోని కాకరపర్రు, పెనుగొండ, కొఠాలపర్రు, శేషమ్మచెరువు, ఆచంట, ఆచంట వేమవరం, మినిమంచిలిపాడు, వద్దిపర్రు, కాంబొట్లపాలెం, నార్నిమెరక, మీదుగా ప్రవహించి లక్ష్యంపాలెం వద్ద గోదావరిలో కలుస్తోంది. ఇక్కడ డ్రెయిన్‌పై ఔట్ ఫాల్స్ స్లూయిజ్ ఏర్పాటు చేశారు. గోదావరికి వరదలు వచ్చినప్పుడు గోదావరిలో నీరు డ్రెయిన్లోకి ఎగదన్నకుండా ఆటోమేటిక్ తలుపులు ఏర్పాటు చేశారు.

నాలుగెకరాల్లో నీట మునిగింది..

పిచ్చెట్టి సత్యనారాయణ, రైతు, పెనుమంచిలి



రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి నాలుగెకరాల్లో పంట పొలం నీట మునిగింది. ఎకరానికి సుమారు రూ.8 వేల వరకూ ఖర్చు చేశాను. మొదటి దఫా ఎరువుల కోటా పూర్తి చేశాను. భారీ వర్షానికి తాడేరు డ్రెయిన్ పొంగిపోవడంతో పంట పొలాలు నీట మునిగాయి. ఏటా సార్వాలో ఇదే పరిస్థితి. మూడు రోజుల నుంచి పొలాల్లో నీటిలో ఉన్నాయి. ఏం చేయాలో పాలు పోవడం లేదు.

కౌలు రైతులను ఆదుకోవాలి..

మానుకొండ వీర్రాజు, కౌలు రైతు, పెనుమంచిలి



పెనుమంచిలిలో ఎకరం పొలం కౌలుకు చేస్తున్నాను. ఎకరాకు సుమారు రూ.5 వేల వరకూ ఖర్చు చేసి నాట్లు వేశాను. తాడేరు డ్రెయిన్ పొంగిపోవడంతో చేను మునిగిపోయింది. మూడు రోజులుగా చేను నీటిలోనే ఉంది. ఇదే పరిస్థితి కొనసాగితే చేలు కుళ్లిపోతాయి. నక్కల, తాడేరు డ్రెయిన్లను ఆధునికీకరించాలి. ఏటా ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి కౌలు రైతులను ఆదుకోవాలి.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి : సిపిఎం

ప్రజాశక్తి - పోడూరు


రెండు రోజులుగా నీటిలో నానుతున్న పంట పొలాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం నాయకులు పిల్లి.ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని తూర్పు పాలెంలో ముంపునకు గురైన పంట పొలాలను సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరి పొలాలు నీటమునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలకు, నారుపోసి నాట్లు వేసినందుకు రూ.15 వేలు ఖర్చయ్యిందని తెలిపారు. రైతులకు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. నక్కల కాలువ గట్టు పటిష్టంగా లేకపోవడం వల్ల పొలాలు నీటమునిగి రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. గట్లను పటిష్టపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శి కంకటాల భాస్కరరావు, ముడే మోజెష్, కేతా కృష్ణారావు పాల్గొన్నారు.

మహిళలపై పెరుగుతున్న దాడులు

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పూర్ణ

ప్రజాశక్తి - ఆకివీడు


రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకూ దాడులు పెరిగిపోయాయని, దేశంలో సైతం ఇదే పరిస్థితి నెలకొందని ఐద్వా జిల్లా కార్యదర్శి జి.పూర్ణ ఆవేదన వ్యక్తం చేశారు. గంటగంటకూ అత్యాచారాలు జరగడం దయనీయమన్నారు. ఐద్వా ఆకివీడు పట్టణ మహాసభ శుక్రవారం స్థానిక 11వ వార్డు శాంతినగర్‌లో జరిగింది. ఐద్వా నాయకురాలు డోకల లక్ష్మి సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడారు. వంట గ్యాస్‌కు నగదు బదిలీ పథకం అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమల్లో మాత్రం అది పూర్తిస్థాయిలో జరగడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రకటించిన ప్రభుత్వం ఏడాది వరకూ అమల్లోకి తీసుకురాలేదన్నారు. నేటి నుంచి అమల్లోకి తీసుకొచ్చినా దానికి లెక్కలేనన్ని షరతులు విధించారన్నారు. సంఘ పట్టణ కార్యదర్శి ఉదయకుమారి వార్షిక నివేదికను ప్రవేశపెట్టి మాట్లాడారు. ప్రతి మహిళకూ నెలకు 1500 రూపాయలు ఇస్తానన్న పథకం నేటికీ అమలు చేయలేదన్నారు. వెంటనే ఈ పథకము అమలు చేయాలని కోరారు. మహాసభ అనంతరం పట్టణ కార్యవర్గం నూతన ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా డోకల లక్ష్మి, కార్యదర్శిగా సందక ఉదయ కుమారి తిరిగి ఎన్నికయ్యారు. మరో 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి జి.పూర్ణ

ఎందరో వీరుల త్యాగఫలం స్వాతంత్ర్యం

ఘనంగా 79వ దినోత్సవ వేడుకలు


కాళ్ల హైస్కూల్లో విద్యార్థినికి నగదు బహుమతి


కలవపూడి సొసైటీ వద్ద..


సీసలి స్పెషల్ మోడల్ స్కూల్లో జాతీయ జెండాతో ర్యాలీ

ప్రజాశక్తి - కాళ్ల

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాళ్ల హైస్కూల్లో టిడిపి గ్రామ అధ్యక్షులు పెంకపాటి వెంకట నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో 19 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులుగా స్కూల్ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్ సుమారు రూ.40 వేల విలువైన వాటిని అందజేశారు. 2024-25 పదో తరగతి ఉత్తీర్ణతలో మండలం ఫస్ట్ సాధించిన నిమ్మల యశస్వినికి ముద్దే విజయలక్ష్మి(టీచర్), అల్లుడు వేముల జగదీశ్వర మాధవరావు రూ.5 వేలు అందజేశారు. పుప్పాల వెంకట నరసింహరావు(బుజ్జి) వెండి వస్తువును నిమ్మల యశస్వినికి బహూకరించారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ బేతు నాగ వెంకట సుబ్బారావు రూ.వెయ్యి నగదును నిమ్మల యశస్వినికి అందజేశారు. పూర్వ విద్యార్థి నారిన శ్రీనివాస్ మండలం సెకండ్ వచ్చిన గంజాల మానికకు వేయి రూపాయల నగదు అందజేశారు. 1999-2000 పూర్వ విద్యార్థులందరూ పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన నిమ్మల యశస్వినికి రూ.11 వేలు, ద్వితీయ స్థానం సాధించిన గంజాల మానికకు రూ.10 వేలు, కేలిని మధు మానసకు రూ.10 వేలు అందజేశారని ప్రధానోపాధ్యాయురాలు పి.భాగ్యలక్ష్మి తెలిపారు. కోపల్లె సొసైటీ వద్ద ఛైర్మన్ నంద్యాల రామరాజు(హాట్‌లైన్స్ బాబు), కలవపూడి సొసైటీ వద్ద ఛైర్మన్ మంతెన నీరా నరసింహరాజు, కాళ్లకూరు సొసైటీ వద్ద ఛైర్మన్ దండు ప్రణవ మూర్తిరాజు, కాళ్ల సొసైటీ వద్ద ఎరుబండి రామాంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

100 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ..

స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రను, వారి త్యాగాలను గుర్తు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఆర్.రవికుమార్ అన్నారు. సీసలి స్పెషల్ మోడల్ పాఠశాల ప్రాంతంలోని యూత్ ఆధ్వర్యాన 100 అడుగుల భారీ జెండాతో ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బిళ్ల కుర్రి ధనలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడారు. మాజీ సర్పంచ్ కట్రెడ్డి శ్రీనివాసరావు, జనసేన గ్రామ అధ్యక్షులు నుకల భోగేంద్ర బాబు, తోట పాంబాబు, తోట సత్యనారాయణ, ఎస్ఎంసి ఛైర్మన్ తెనాలి అశోక్ బాబు, ఉపాధ్యాయులు బిఆర్ఎంకె.స్వామి, ఎన్.విజయలక్ష్మి ర్యాలీలో పాల్గొన్నారు.

మొగల్తూరు : స్థానిక పిఎసిఎస్ సొసైటీ కార్యాలయ ఆవరణలో ఛైర్మన్ నిప్పులేటి తారక రామారావు, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాని, స్థానిక పిహెచ్‌సి ఆవరణలో వైద్యులు కె.లక్ష్మీస్మృతి ఆధ్వర్యాన ఎంపిపి అంటే సూర్యావతి, రెవెన్యూ కార్యాలయ ఆవరణలో డిప్యూటీ తహశీల్దార్ డి.సుగుణ సంధ్య, ఎంఇఒ కార్యాలయ ఆవరణలో ఎంఇఒ యు.శామ్యూల్ జాన్, మొగల్తూరులోని పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వై.నాగలక్ష్మి జెండా ఎగురవేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ నబిలి శ్రీనివాస్, మొగల్తూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, వైశ్య కళ్యాణ మండపం వద్ద ఆ సంఘ నాయకులు అనంతపల్లి రాధాకృష్ణ తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని గ్రామాలలో శుక్రవారం జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. మండలంలోని రామన్నపాలెంలో జెడ్‌పి ఉన్నత పాఠశాల, జెండా స్తంభం, పంచాయతీ కార్యాలయంలో విప్ బొమ్మిడి నాయకర్, మొగల్తూరులోని పాతకాలవ సెంటర్ ప్రాంతం, గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతాలలో టిడిపి ఇంచార్జి మైనార్టీ వ్యవహారాల శాఖ ప్రభుత్వ సలహాదారులు ఎంఎ షరీఫ్, టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, మొగల్తూరులోని పాలపర్తివారి పేట, స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతాలలో వైసిపి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ మాజీ విప్ ముదునూరి ప్రసాద్ రాజు జాతీయ జెండా ఎగరవేశారు.

గణపవరం : ప్రపంచంలో భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య వరిశ్రమలలో అగ్రగామిగా నిలుస్తోందని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం గణపవరం ఎంపిడిఒ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంపిడిఒ ఆర్.బేబి శ్రీలక్ష్మి, తహశీల్దార్ జె.అప్పారావు, ఎంఇఒ జె.బాలయ్య పాల్గొన్నారు.

మండలంలో ఉన్న విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. గణపవరం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సిహెచ్.శ్రీనివాస్ గౌడ జెండా ఆవిష్కరించారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి, హైస్కూల్లో హెచ్ఎం జి.వీరదేవి, బాలికల హైస్కూల్లో హెచ్ఎం తోట అప్పారావు, వాణిక్య జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ ఎండి సాదత్ ఉస్సేన్, పిప్పర హైస్కూల్లో హెచ్ఎం వెంకటేశ్వరరావు జెండా ఎగరవేశారు. మండలంలో ఉన్న 25 పంచాయతీల వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి.

పిప్పర గ్రంథాలయంలో మాజీమంత్రి ఇందుకూరి రామకృష్ణం రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి రామకృష్ణం రాజు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాశిపాడు కోఆపరేటీవ్ బ్యాంకు ప్రెసిడెంట్ కొలను శ్రీనివాస్ రాజు, గుడ్ల కృష్ణారావు, ఐ.వి.రాజు, బుచ్చి మాస్టర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన సరిపల్లి, బువ్వనపల్లి విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, జామెట్రీ బాక్సులు, స్కేల్సు, పెన్సిల్లు, రబ్బర్ సెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేసినట్లు అధ్యక్ష కార్యదర్శులు వెల్లంకి నరేష్, కేలారి రవిబాబు తెలిపారు.

తణుకు : జాతీయ జెండా అంటే స్ఫూర్తి, త్యాగం, ధైర్యం అని దానికి అనుగుణంగా దేశ సమగ్రతతో పాటు సమానత్వం కోసం కృషి చేయాలని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తణుకులో నిర్వహించిన వేడుకల్లో ఎంఎల్ఎ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం నేడు తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని ప్రజా సంఘాల నాయకులు బళ్ల చిన వీరభద్రరావు అన్నారు. సర్దార్ భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యాన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం వేల్పూరులోని స్థానిక మినీ బైపాస్ రోడ్‌లో ఉన్న స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, లంకే దుర్గారావు, కర్రి అర్జున్, వాటాల నాగేశ్వరరావు, విశ్వనాథం సుబ్బారావు, రుద్రాక్షల శ్రీనివాసు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యాన..

స్వాతంత్ర సమర యోధుల ఆశయాల సాధనకోసం పోరాటం సాగిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, ఐలు జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి, సిఐటియు జిల్లా నాయకులు అడ్డగర్ల అజయ కుమారి తెలిపారు. శుక్రవారం స్థానిక బ్యాంక్ కాలనీ వద్ద ఉన్న స్వాతంత్ర సమర యోధుల విగ్రహాల వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యాన ఘనంగా పూలతో నివాళులర్పించారు. గార రంగారావు, ఎం.రమేష్, సిహెచ్.రామకృష్ణ, అంబటి రామకృష్ణ, పి.దక్షిణామూర్తి, మేకా నాగేశ్వరావు, శివ కుమార్, పిఎల్.నర్సింహారావు పాల్గొన్నారు.

ఆచంట : ప్రజలందరూ స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తుల స్ఫూర్తితో పనిచేయాలని ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు అన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయంలోనూ, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోనూ వివిధ గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంపిడిఒ బిఎస్ఎస్.కృష్ణమోహన్, ఎఒ పూర్ణ బాబ్జి, ఆర్ఐ జయలలిత, డిటి రాజ్యలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

కొడమంచిలి హై స్కూల్లో మన ఊరి అసోసియేషన్ ఆధ్వర్యాన కీర్తిశేషులు కోరిపల్లి లక్ష్మీనారాయణ, బుల్లెమ్మ జ్ఞాపకార్థం వారి మనవడు నెక్కంటి రవీంద్రనాథ్ పదవ తరగతిలో 1, 2, 3 ర్యాంకులు సాధించిన విద్యార్థులు బండి అనుపమ 1వ ర్యాంకు విద్యార్థికి రూ.2,500, డొల్లా మేఘన 2వ ర్యాంక్ రూ.2 వేలు, పులిదిండి సురేష్ కుమార్ 3వ ర్యాంక్ రూ.1,500 చొప్పున నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వరరావు, ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్ జీవన్ రావు, చిలుకూరు చంటి, చిలుకూరి శ్రీను పాల్గొన్నారు.


తణుకులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ రాధాకృష్ణ


గణపవరంలో..



తాడేపల్లిగూడెంలో..

వీరవాసరం : వీరవాసరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన 79వ స్వాతంత్ర దినోత్సవంను సత్యవతి కన్వేన్షన్‌లో శుక్రవారం నిర్వహించారు. సెక్రెటరీ దేవిరెడ్డి పుల్లారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ట్రెజరర్ గొలగాని సత్యనారాయణ మాట్లాడారు. పాలకొల్లు లయన్స్ నాయకులు మురళీ, జాయింట్ సెక్రెటరీ మేకా వెంకట సుబ్బారావు, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ పినిశెట్టి వెంకట రామారావు, క్లబ్ మెంబర్‌షిప్ ఛైర్మన్ కొప్పినిడి శ్యామల రావు, డైరెక్టర్లు వెలక్కాయల రామకృష్ణ పాల్గొన్నారు.

తహశీల్దార్ ఎవి రామాంజనేయులు, ఎంపిపి వీరవల్లి దుర్గ భవాని చంద్రశేఖర్, వీరవాసరం పంచాయితీ వద్ద సర్పంచి చికిలే మంగతాయారు, మత్స్యపురి సహకార సంఘం కార్యాలయం వద్ద సిఇఒ నాగరాజు జెండా ఆవిష్కరణ చేశారు.

తాడేపల్లిగూడెం : మోడీ ప్రభుత్వంలో భారతదేశమంతటా స్వేచ్ఛ వాయువులు వీస్తున్నాయని రాష్ట్ర విప్, ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తహశీల్దార్ కార్యాలయం, జెడ్‌పి హైస్కూల్, మున్సిపల్ కార్యాలయం, ఎండిఒ కార్యాలయం, పెంటపాడు మండల తహశీల్దార్ కార్యాలయం, ఎండిఒ కార్యాలయంలలో జెండా వందనం కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, భవన నిర్మాణ కార్మికుల ఛైర్మన్ వలవల బాబ్జి, తహశీల్దార్ సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం బ్రహ్మానంద రెడ్డి ఉల్లిపాయల మార్కెట్ యూనియన్ కార్యాలయం వద్ద అల్లు సుబ్బారావు అధ్యక్షతన 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను చల్లా చందరావు ఆవిష్కరించారు. సిరపరుపు రంగారావు, బంకురు నాగేశ్వరరావు మాట్లాడారు. కరక వెంకట్రావు, సిరపు గణేష్, బేతా అప్పారావు, సలమూరి సత్యనారాయణ, గోర్లు రమేష్, సిరపు మహేష్, చీర వెంకన్న, వెన్నెల శ్రీను, దౌర్లు సీతయ్య పాల్గొన్నారు.

ఎపి నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, ఎపి నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ ఎన్‌వి.రమణారావు ఆధ్వర్యాన సంస్థ ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద ఘనంగా నిర్వహించారు.

పాలకోడేరు : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో ఎంపిపి భూపతి రాజు సత్యనారాయణ రాజు(చంటి రాజు) డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కునదరాజు మురళీకృష్ణంరాజుతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. జెడ్‌పిటిసి పెచ్చేటి లక్ష్మీ తులసి సుబ్రమణ్యం, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శ్రీనివాసరాజు, గొల్లలకోడేరు మాజీ సర్పంచి గాదిరాజు సూర్యనారాయణ రాజు, డిప్యూటీ ఎంపిడిఒ రాంప్రసాద్, ఉప ఎంపిపి లక్ష్మీ తులసి, ఎంపిటిసిలు గాంధీ, షేక్ పాప సాహెబ్, పాల జ్యోతి, పంచాయతీరాజ్ ఎఇ విజయకుమార్ రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ వర్మ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పాలకోడేరు, శృంగవృక్షం, విస్సాకోడేరు సొసైటీల వద్ద త్రి సభ్య కమిటీ సభ్యులు, ఆయా పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచులు జంగం సూరిబాబు, ఇంజేటి మరియమ్మ, బొల్లా శ్రీనివాస్, గొట్టుముక్కల వెంకట శివరామరాజు ఎగరవేశారు.

వేంద్ర జెడ్‌పి పాఠశాల కమిటీ ఛైర్మన్ కడలివెంకట ఫణికుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం గత ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 572 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన కేతా సుమ, రేలంగి భరత్ కుమారులకు రూ.10 వేల చొప్పున, తృతీయ స్థానంలో నిలిచిన ఎం.తేజకు రూ. 5 వేల నగదు అందజేశారు. స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ మునుకోటి రవికుమార్ ఆరోతరగతి నుంచి పదోతరగతి వరకు ప్రథమస్థానంలో నిలిచిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున వారి అకౌంట్లో జమచేసి పాస్ బుక్కులు అందజేశారు. బంటుమిల్లి ఎంపిపి పాఠశాల విద్యార్థులకు విద్యాదాత బొక్కా ప్రసాద్ రూ.6 వేలు విలువైన ట్రైలు, ఐడి కార్డులు, డైరీలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యాన..

యలమంచిలి : మండలంలోని చించినాడ అమరవీరుల స్మారక భవనం వద్ద సిపిఎం ఆధ్వర్యాన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను సిపిఎం సీనియర్ నేత కేతా సూర్యారావు ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో రైతు నాయకులు రుద్రరాజు చిన్నవర్మ, సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, సిపిఎం జిల్లా నేత బాతిరెడ్డి జార్జి, సీనియర్ నాయకులు మాసవరపు సుబ్బారావు, దేవ సుధాకర్, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, గూడూరి ఆంజనేయులు, ఐద్వా జిల్లా నేత సరిపల్లి జయప్రభ, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి సుగుణ, జిల్లెల్ల ప్రశాంతి, వార్డు మెంబరు మల్లుల పుల్లారావు, ప్రజానాట్యమండలి కళాకారులు మొమ్మిడివరపు అంజనేయలు, శెట్టిమి భాస్కరరావు, డివైఎఫ్ఐ నాయకులు మురాల రాజేష్, ఉదయ్ కుమార్, విప్పర్తి రమేష్, పల్లేరు వెంకటస్వామి, శివాజీ, లూథర్ బాబు పాల్గొన్నారు.


ఆకివీడు : పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో ఆయా సంస్థల అధినేతలు జెండాలు ఎగురవేసి పతాక వందనం చేశారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ నందూరి వెంకటేశ్వరరావు, దుంపగడప వివి గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.శారద, స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఛైర్‌పర్సన్ జామి హైమావతి, అయిభీమవరం కెవికె రాజు హై స్కూల్‌లో హెచ్ఎం ఎస్‌వి.అనురాధ, విద్యా వికాస్ కళాశాలలో ప్రిన్సిపల్ బి.బలరాంబాబు జాతీయ జెండా ఎగురవేశారు.


నరసాపురం : పట్టణ, మండలంలో 79వ స్వాతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, కాలేజీలు, స్కూళ్లు, కార్మిక యూనియన్ల ఆధ్వర్యాన జాతీయ జెండాలను నాయకులు, అధికారులు ఎగురవేశారు. టిడిపి, జనసేన ఆధ్వర్యాన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వైసిపి ఆధ్వర్యాన 100 మీటర్ల జాతీయ జెండాతో పట్టణంలో భారీ ప్రదర్శన చేశారు. జనసేన పార్టీ కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్ నాయకర్ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ మైనార్టీ సలహాదారు ఎంఎ షరీఫ్, టిడిపి ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, మత్స్యకార అభివృద్ధి, సంక్షేమ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు జాతీయ జెండాలు ఏగరవేశారు. అనంతరం కాపు కార్పొరేషన్ ఛైర్మన్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు ఆధ్వర్యాన రుస్తుంబాద నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం కార్యాలయంలో కవురు పెద్దిరాజు, త్రిమూర్తులు జాతీయ జెండాలను ఎగరవేశారు.

పెనుమంట్ర : ఎందరో నేతలు చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్రంను యువత మరింత ప్రగతికరం చేయాలని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని మార్టేరు సెంటర్‌లోని జెండా స్తూపం వద్ద త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కూటమి నాయకులు వెలగల బుల్లి రామిరెడ్డి, గూడూరి మురళీ మోహన్, కర్రి అచ్యుత్ రామారెడ్డి, చిర్ల బాలాజీ రెడ్డి పాల్గొన్నారు.

పెనుగొండ : మండలంలో గాంధీ బొమ్మ సెంటర్లో ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ జాతీయ జెండా ఎగరవేశారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను కొనియాడారు. ఎంపిడిఒ సూర్యనారాయణ, ఎంపిపి పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


నరసాపురంలో బైక్ ర్యాలీ


పాలమూరు సొసైటీ వద్ద..


ఉండిలో విద్యార్థికి నగదు ప్రోత్సాహకం

ఉండి : ఉండి పెద్ద వంతెన సెంటర్లో కాంగ్రెస్ స్థూపం వద్ద నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు ఆధ్వర్యాన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కనుమూరి బాపిరాజు, గోపాలకృష్ణంరాజు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్యంరాజు, మాజీ రాష్ట్ర కార్యదర్శి సోడదాసి గంగయ్య, మండల అధ్యక్షుడు వారాడ కొండలరావు, పాలకోడేరు మండల అధ్యక్షుడు గాదిరాజు శ్రీనివాసరాజు జెండా వందనం చేశారు.

కెవిపిఎస్ ఆధ్వర్యాన..

పాందువ్వ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసు గోపి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు సైతం అర్పించిన మహనీయులను గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో డి.గోపాలం మాస్టారు, గ్రామ పెద్దలు కెవిపిఎస్ బృందం అర్జున్, ప్రశాంత్, ఎం.రామయ్య కాసులు, చిట్టిబాబు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు..

దాతల ప్రోత్సాహంతో విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.రామలక్ష్మి అన్నారు. దాతల సహకారంతో నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. దాతలు గోవాడ శేషు, ముదునూరి శివరామరాజు, ఇందుకూరి గజపతిరాజు, ఉపాధ్యాయురాలు సంధ్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పాలకొల్లు రూరల్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చిట్టూరి కనక లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్.ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పాల శ్రీనివాస్, విఆర్ఒ జోగారావు పాల్గొన్నారు.

భీమవరం టౌన్: జిల్లా ఎస్‌పి క్యాంప్ కార్యాలయంలో ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి పోలీస్ సంప్రదాయ జాతీయగీతాల ఆలాపన నడుమ జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం సమర్పించారు. డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, ఆర్మ్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఇందుమతి, ఆకివీడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.జగదీశ్వర్ రావు పాల్గొన్నారు.

పెనుమంట్ర : పొలమూరు సొసైటీ ఛైర్మన్ కండిబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యాన సొసైటీ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. సొసైటీ సభ్యులు పసుపులేటి నాగ ధనలక్ష్మి, చీపురుపల్లి ఆంజనేయులు, టీ టిడిపి అధ్యక్షులు వివేక రాఘవేంద్ర రాజు, జనసేన అధ్యక్షులు తోరం వెంకన్నబాబు పాల్గొన్నారు.

పాలకొల్లు : మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ ఇంజనీర్ రాజకుమార్ టిపిఒ వీరభద్రం పాల్గొన్నారు. ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజరాజేశ్వరి అధ్యక్షతన జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ టి.కృష్ణ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా శ్రీమన్నారాయణ బాధ్యతలు

ప్రజాశక్తి - నరసాపురం


బాధ్యతలు చేపడుతున్న శ్రీమన్నారాయణ

నరసాపురం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ప్రాంగణంలో వైస్ ఛైర్మన్ దేశినీడి లక్ష్మి గంగాదర్, పాలకవర్గం సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మార్కెట్ ఆదాయం పెంపు తదితర విషయాలపై చర్చించారు. త్వరలో ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి పుంత రహదార్ల అభివృద్ధికి పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో తనకు అప్పగించిన మార్కెట్ కమిటీ బాధ్యతలు మరింతగా కృషిచేసి పూర్వపు వైభవం తీసుకువస్తానన్నారు. గతంకంటే మార్కెట్ యార్డ్‌ని మరింత అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్తానని తెలిపారు.

పిఎం లంక సొసైటీ ఛైర్మన్‌గా సూర్యారావు


సూర్యారావును అభినందిస్తున్న గ్రామస్తులు

నరసాపురం : మండలంలోని పిఎం లంక సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా శుక్రవారం పులపర్తి సూర్యారావు బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు సభ్యులుగా కోడి వీర వెంకట సత్యనారాయణ, పొన్నమండ ముత్యాలరాజు బాధ్యతలు చేపట్టారు. పాలకవర్గంచే కార్యదర్శి పి.విజయ్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పులపర్తి సూర్యారావు మాట్లాడుతూ నిస్వార్థంగా పనిచేసి రైతులకు, సొసైటీకి పేరు తీసుకొస్తామన్నారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం త్రిసభ్య కమిటీని సర్పంచి కడలి పద్మారావు, ఉప సర్పంచి పులపర్తి నాగరాజు, సత్యనారాయణ, బళ్ల హనుమంతరావు, కారిచర్ల ఈశ్వరరావు అభినందించారు.

నిందితుడిపై పోక్సో కేసు


నరసాపురం: నరసాపురం రూరల్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన తొమ్మిదేళ్ల బాలికపై ఓ కామాంధుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన ఈనెల 13న చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక తల్లి వ్యవసాయ పనికి వెళ్లి ఇంటికి చేరే సరికి తమ కుమార్తె ఇంటివద్ద కనిపించలేదు. దీంతో ఆమె పనికి వెళ్లిన భర్తకు ఫోన్ చేసింది. బాలిక తల్లిదండ్రులు కుమార్తె కోసం వెదకగా ఇంటి సమీపంలోని కుడిపూడి నాగ బాలాజీ ఇంటి వద్ద బాలిక ఉంది. బాలికను ఆడుకునేందుకు బాలాజీ ఇంటికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. జరిగిన విషయాన్ని బాలిక ఏడుస్తూ తల్లిదండ్రులకు చెప్పడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు బాలికపై అత్యాచారానికి పాల్పడిన కుడిపూడి నాగ బాలాజీపై పోక్సో కేసు నమోదు చేసినట్లు నరసాపురం రూరల్ ఎస్ఐ టివి.సురేశ్ తెలిపారు.


పనులు నిలుపుదల చేస్తున్న పంచాయతీ కార్యదర్శి గోపి

అక్రమ లేఅవుట్‌లు వేస్తే కఠిన చర్యలు

పంచాయతీ కార్యదర్శి బంగారు గోపి

పాలకోడేరు : గ్రామంలో అక్రమ లేఅవుట్ ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాలకోడేరు పంచాయతీ కార్యదర్శి బంగారు గోపి హెచ్చరించారు. పాలకోడేరులో అక్రమ లేఅవుట్‌లో చేపట్టిన పనులను పంచాయతీ కార్యదర్శి బంగారు గోపి శుక్రవారం నిలుపుదల చేయించారు. అనుమతులు లేకుండా ఎటువంటి పనులు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. పనులు చేపడుతున్న సిబ్బందిని వెంటనే ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆయన సూచించారు. ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.


పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ఎంఎల్ఎ అంజిబాబు


స్నేహశీలి, సేవాతత్పరుడు నాగేశ్వరరావు

ఘనంగా పుట్టినరోజు

భీమవరం టౌన్ : పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో వారి మిత్ర బృందం, యూత్ సభ్యులు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు అన్నారు. శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎఎంసి మాజీ ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను కెఎన్ఆర్ యూత్ ఆధ్వర్యాన పలు సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్, వీరమ్మ పార్క్ సెంటర్‌లోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో భోజనం, పాత బస్టాండ్ దగ్గర అన్న క్యాంటీన్ దగ్గర కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాన్ని ఎంఎల్ఎ అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత


తాడేపల్లిగూడెం : పేదలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ అన్నారు. పెంటపాడు మండలం అలంపురం గ్రామంలో శుక్రవారం ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి, నాలుగు లక్షల 70 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.


గణపవరం : అవార్డు అందుకుంటున్న ఎఒ


పాలకొల్లు రూరల్ : సత్తిబాబు


కాళ్ల : దాట్ల వెంకటరామరాజు


ఉండి : శ్రీనివాసరాజు


భీమవరంటౌన్ : సాయి రవితేజ

ఉత్తమ సేవలకు అవార్డులు

గణపవరం : ఉత్తమ వ్యవసాయాధికారిగా శుక్రవారం అవార్డు అందుకున్నట్లు గణపవరం వ్యవసాయాధికారి ఆర్ఎస్.ప్రసాద్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భీమవరంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతులమీదుగా అవార్డు అందుకున్నట్లు చెప్పారు.

పిహెచ్‌సి సిబ్బందికి ఉత్తమ సేవా అవార్డులు..

పాలకొల్లు రూరల్: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి యూనిట్‌లో ఎస్‌టిఎస్‌గా పనిచేస్తున్న కడలి సత్తిబాబు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ సిహెచ్.నాగరాణి, ఎస్‌పి నయీం అద్నాన్ చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డును అందుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ కె.వరప్రసాద్‌కు నరసాపురం ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కార అవార్డునందుకున్నారు.

జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపిపి

కాళ్ల : ఎంపిపి పెన్మేత్స శిరీష విశ్వనాథరాజు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మండలాభివృద్ధికి కృషి చేసినందుకు ఈ అవార్డు వచ్చింది.

కాళ్లకూరు గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుంచి దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.కోటి 30 లక్షలతో పేద ప్రజలకు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు, పలు అభివృద్ధి పనులు నిర్వహించిన ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ దాట్ల వెంకట రామరాజు అవార్డు అందుకున్నారు. సేవా విభాగంలో అవార్డు వచ్చింది.

ఉత్తమ అవార్డు అందుకున్న విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్

ఉండి: ఏలూరులోని విద్యుత్ శాఖ సెక్షన్ ఇంజనీర్ నుంచి ఉండి మండల విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు ఉత్తమ అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. భీమవరం డివిజన్‌లో విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తున్నందున అవార్డు వరించింది. పోలీస్ శాఖ నుంచి ఎండగండి డెడ్ బాడీ డోర్ డెలివరీ కేసును చాకచక్యంగా చేదించడంలో పాత్ర వహించిన ఉండి ఎస్ఐ మహమ్మద్ నసీరుల్లా, కానిస్టేబుల్ అవినాష్‌లకు ఉత్తమ ప్రతిభ అవార్డులు అందజేశారు. రెవెన్యూ శాఖలో తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ ఆనంద్, గ్రామ రెవెన్యూ సహాయకులు ఎన్.మణిమాలకు ఉత్తమ ప్రతిభా అవార్డులు అందాయి.

మొగల్తూరు : ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాని, తహశీల్దార్ కె.రాజకిషోర్, ఎస్ఐ జి.వాసు, ఆర్ఐ ముచ్చర్ల నిరంజన్, కానిస్టేబుల్ పుప్పాల నాగేంద్రబాబు, మండల పరిషత్ కార్యాలయ సూపరిటెండెంట్ ఎస్ఎన్ఎస్‌హెచ్.శ్రీనివాస్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందించారు.

భీమవరం టౌన్ : జిల్లా కలెక్టరేట్ భీమవరం పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పులి సాయిరవితేజ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి టి.నాగేశ్వరరావు, సహాయ పౌర సంబంధాల అధికారి కె.సత్యనారాయణ రాజు, సీనియర్ అసిస్టెంట్ కె.వెంకటేశ్వరరావు, ఆర్ఎ డి.సోమరాజు, ఫొటోగ్రాఫర్ వై.రత్నాకర్, పి.వీరభద్రం, జె.రాజేష్ బాబు అభినందనలు తెలిపారు.